సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 21 డిసెంబర్ 2023 : పేజీలు 8

## సీఎం సారు కూకట్‌పల్లిపై

# జర నజర్ పెట్టండి సారు

- దొర దోపిడి
- కేసీఆర్ అభిమాన సంఘం పేరుతో దోపిడి
- ఓవర్‌ల్యాప్ పేరుతో అడ్డా
- ఇప్పటికే 30 ఎకరాలు స్వాహా
- తిరిగి విజృంభిస్తున్న కబ్జాదారుడు
- రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులకు ప్లాట్ల కేటాయింపు
- అవినీతి పోలీసు అధికారులతో దోస్తాని ?
- దోపిడి చేసి చర్యలకు జంకుతున్న అధికార గణం



2 లో

# రేషన్ పరేషాన్

- నాణ్యతలేని బియ్యంతో పేదలు పస్తులు
- రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించాలని డిమాండ్
- సన్నబియ్యంతో దళారుల దోపిడిని అరికట్టవచ్చు
- పక్కదారి పడుతున్న రేషన్‌కు ప్రభుత్వం కళ్ళెం వేయాలి
- దశాబ్ద కాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నా పేదలు
- కొత్త ప్రభుత్వంలో పేదల ఆశలు చిగురించేనా?



2 లో

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై దశాబ్ద కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలు నూతన ప్రభుత్వంలో చిగురించేనా?



# సీఎం సారు కూకట్‌పల్లిపై జర నజర్ పెట్టండి సారు





కూకట్ పల్లిలో మాజీ సీఎం కేసీఆర్ అభిమాన సంఘం పేరుతో ఓ కబ్జాదారుడు విచ్చల విడిగా ప్రభుత్వ స్థలాలను దోపిడిచేస్తున్నాడు. ఓవ ర్ ల్యాప్ పేరుతో రెవెన్యూశాఖలోని లోపాలను అడ్డంపెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను చెరబట్టి కోట్లకు పడుగలెత్తాడు. ఇది చాలదన్నట్లు ఇప్పుడు మరోసారి భూమాయకు తెరలేపాడు. ఎకరాలకు ఎకరాలు దోచేసి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల్లో పనిచేసే స్థానిక అధికారులతో పాటు అవినీతి ఖాకీలకు సైతం స్థలాలను ఎర వేసి వారిని కబ్జాదారుడు తన సామాజ్యంలోకి రానివ్వకుండా వూనుకుంటున్నాడు. ఎవరైనా అడుగుపెట్టారో అవినీతి ఖాకీలతో బెదిరింపులకు గురిచేయడం కబ్జాదారుడి( మాజీ సీఎం అభిమాన సంఘ అధ్యక్షుడు)కి వెన్నతోపెట్టిన విద్య. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యింది. కూకట్పల్లి మండలంలో జరిగిన భూపందెరం పై సీఎం రేవంతడ్డి నజర్ కేంద్రీకరించి విలువైన ప్రభుత్వ భూములను రక్షించాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ :హైటెక్సిటీకి అత్యంత సమీప ప్రాంతం.. గజం విలువ 50 వేలకు పైనే.. ఇంతటి విలువైన భూముల పై ఓ కబ్జాదారుడి కన్ను పడింది. గతంలో సదరు కబ్జాదారుడికి తిననీకి తిండికూడా లేకుండే.. కూకట్పల్లిలోని ఓ దొర వంచన చేరి దొర దొర అని చేరి దొరకు చెందిన భూములను స్టడీ చేసి కూకట్పల్లి, మూసాపేట ప్రాంతాలకు చెందిన ఓవర్ ల్యాప్ భూములపై కన్నేశాడు.. సుమారు 30 ఎకరాలను కొల్లగొట్టేందుకు పథకం రచించి కూకట్పల్లి దొరకు మాయమాటలు చెప్పి ఆ భూముల పై సర్వేచేయించి ఏకంగా జెండా పాతేశాడు. అమ్మిన భూమిలో దొర కుటుంబానికి ఫిఫ్టీ– సదరు కబ్జాదారుడి (అదేనండి మాజీ సీఎం కేసీఆర్ అభిమాన సంఘం)కి ఫిఫ్టీ షేర్ కింద ప్రభుత్వ భూములను దోచేస్తున్నారు. ఇలా దోచి దోచి లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయ భూములను సైతం కొల్లగొట్టేశారు. పరికి చెరువు ఎఫ్టీఎల్, బఫర్ భూములను కూడా వదలకుండా యదేచ్ఛగా చెరువును వూడ్చి ప్లాట్లు చేస్తూ విక్రయిస్తున్నాడు. ఇలా ఆది అంతం లేకుండా మాజీ సీఎం కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడినంటూ గత ప్రభుత్వ హాయాంలో డైనోసారు వలే విజృంభించి అందిన కాడికి ప్రభుత్వ భూములను దోచేశాడు.

★ప్రభుత్వం మారినా.. చిన్నదొర భూదాహం తీరదా..?

కూకట్ పల్లి మండల కార్యాలయ పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను దోచేయడంలో సిద్ధహస్తులైన కబ్జాదారులు మండల కార్యాలయంలో పనిచేసే అధికారులను మచ్చిక చేసుకోవడం వివాదాస్పద భూముల పై నజర్ పెట్టి తప్పుడు పత్రాలను సృష్టించడం ప్రభుత్వ జాగల్లో తిష్టావేసి వాటిని విక్రయించడం ద్వారా కోట్లు కొల్లగొట్టడం పనిగా పెట్టుకున్నారు. ఇలాంటి వారిలో మాజీ సీఎం కేసీఆర్ అభిమానం సంఘం అధ్యక్షుడినని చెప్పుకుంటూ ఓ కబ్జాదారుడు గత పదిహేనేళ్లుగా కబ్జాలు పెట్టుకోవడం దోచేయడమే నిత్యకృత్యంగా పెట్టుకున్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ అభిమాన సంఘం అంటూ పదేళ్లు వినని అధికారులను బెదిరించి మచ్చిక చేసుకున్న వారికి తాను దోచిన భూమిలో ప్లాట్లు చేసి ఎరగా వేసేవాడు. ఇలా భూదేవి హిల్స్ అనే ఓ సామ్రాజ్యాన్ని సృష్టించి దాదావు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని దోచేశాడు. ఇది చాలదన్నట్లు తాజాగా పరికి చెరువు ఎఫ్టీఎల్, బఫర్ స్థలాలను వూడ్చేసి ప్లాట్లు చేస్తూ ఇష్టారాజ్యంగా జలవనరులను సైతం దోచేస్తున్నాడు. ఇత గాడి భూదాహానికి ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, దేవాలయ భూములు అన్ని మాయమయ్యే పరిస్థితి దావురించింది.

★కబ్జాదారుడికి కర్తా, కర్మా, క్రియలు ఆ అవినీతి అధికారులే

ప్రభుత్వ భూములు దోచేయడం కోట్లకు పడుగలెత్తడం నేర్చుకున్న కబ్జాదారుడు రుచిమరిగిన తిమింగళం వలె భూనందెరానికి తెరలేపి అవినీతి అధికారుల సహాయంతో ఇష్టారాజ్యంగా భూదోపిడి చేస్తున్నాడు. ఇతని వెనుక రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, అవినీతి ఖాకీలే ప్రధాన సూత్రదారులుగా ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఇక గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధుల మద్దతు సరేసరి. స్థానిక కార్పొరేటర్లకు ఒక్కొక్కరికి వేయి గజాలు నోటరీ చేయడం, పై శాఖల అధికారులకు కూడా నోటరీ చేయడం బినామీలకు అమ్మి ఇవ్వడంతో సంతృప్తులైన అవినీతి అధికార గణం కళ్లుండి కబోదిలా వ్యవహరించి అటువంక కూడా చూసేవారు కాదు. పదేళ్ల పాలనలో రెవెన్యూలో జరిగిన దోపిడికి మాజీ సీఎం కేసీఆర్ అభిమాన సంఘ అధ్యక్షుడి కబ్జాలే ఉదాహారణగా తీసుకుని సీఎం రేవంతడ్డి సారు కూకట్పల్లి మండల రెవెన్యూ భూముల విషయంలో ప్రత్యేక నజర్ కేంద్రీకరించి అవినీతి అధికారుల పై కొరడా ఝులిపించడమే కాకుండా ప్రభుత్వ భూములను దోచేస్తున్న కేటుగాళ్లను కటకటాల్లో వేయాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్:దేశంలో మళ్లీ కరోనా విస్తరిస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సూచించారు. బుధవారం మార్నింగ్ వాక్లో భాగంగా డివిజన్ పరిధిలోని ఓల్డ్ హయత్ నగర్ లోని రాజరాజేశ్వరి దేవాలయ వీధి, పద్మావతి కాలనీ, హై కోర్ట్ కాలనీ, శారదా నగర్తో పాటు పలు పలు కాలనీల్లో పర్యటించి పారిశుద్ధ కార్మికుల విధి నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మళ్లీ కరోనా మహమ్మాయి విస్తరిస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని తెలిపారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు డివిజన్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ జవాన్ లక్ష్మయ్యకు సూచించారు.



# రేషన్ పరేషాన్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై దశాబ్ద కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలు నూతన ప్రభుత్వంలో చిగురించేనా? కొత్త ప్రభుత్వ నిర్ణయాలు పేదలకు మేలు చేసే విధంగా ఉంటాయనడా నికి నిదర్శనం ఇటీవల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వారి ఆశయ సాధన పేదల సంక్షేమమే మాధ్యేయం అనే మాట. అధికారం అంది పుచ్చుకున్న ప్రభుత్వాలు వాటి ఆచరణలో అనేక పాట్లు పడాల్సి వస్తుంది. ఆచరణ కష్ట సాధ్యమైనవుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అభివృఎద్ధికి ప్రతిపక్షాలు అడ్డు పడుతున్నాయని ఒక రాయి విసరడం షరా మామూలే. దశాబ్దాలుగా అధికారం అందిపుచ్చుకున్న పార్టీలు పేదలను పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వాలు మారుతున్న పేద వాడి బతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా వుంది. పేదలకు కడువు నిండా లనే సదుద్దేశంతో కిలో రూపాయి పథకాన్ని నాటి దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రభుత్వం అమలుపరిచింది .మూడు దశాబ్దాలుగా పథకం ఎన్నో అవక తవకలతో సాగుతూ దళారులకు వరంగా మారిందనడానికి నిదర్శనం రేషన్ బియ్యం తరలింపు వాహనాలు పట్టుబడ్డాయనే వార్తలు. పేదలను జల్లేడ పట్టి ప్రభుత్వాలు రేషన్ కార్డులను జారీ చేసి వాటి ద్వారా కిలో బియ్యం అందిస్తుంది. ప్రభుత్వం పేదలకు రేషన్ బియ్యం అందించాలని మిల్లర్ల దగ్గరనుండి మార్కెట్ రేటుకు బియ్యం కొని సబ్సిడీతో రేషన్ షావుల ద్వారా పేదలకు అందించడం లక్ష్యం. అట్టి మిల్లర్ల నుండి నాణ్యత పరమైన బియ్యం సేకరించాల్సిన సివిల్ సప్లై అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై నాణ్యేతర పరమైన బియ్యాన్ని సేకరించి గోదాన్లలో నిల్వ చేస్తారు. అట్టి బియ్యం వురుగులకు ఆవాసలై తిరిగి రేషన్ షావుల ద్వారా పేదలకు చేరుతాయి. వాటిని వండుకొని తినే పరిస్థితిలో లేకపోయినా ఆకలి వాటిని తినే విదంగా చేయడంతో రోగాల బారిన పడవలసి వస్తుంది. రేషన్ కార్డుల జారీలో ప్రజా ప్రతినిధుల హస్తం వుండటంతో పేదలను గుర్తించడంలో ప్రభుత్వ అధికారులకు కష్ట సాధ్యమే. తీరా రేషన్ కార్డు ప్రక్రియ పూర్తైనా, బినామీ పేర్లతో రేషన్ డిలర్ల దందా ప్రక్రియ మరో అవినీతికి తెర లేస్తుంది. దళారులు, అధికారులు, రేషన్ డీలర్ల కుమ్మక్కుతో పేదల బియ్యం పక్కదారి పట్టి కోట్లరూపాయలు అవినితి పరుల ఖాతాలో చేరుతున్నాయి. ఎట్టకేలకు పోలీసుల సహాయంతో రేషన్ బియ్యం తరలింపు ముఠాను పట్టుకొని పట్టుమని నెలలు గడవకముందే కొంత మంది అవినీతి పోలీసులతో కేసు లు నీరుగారిపోయే విషయం అందరికి తెలుసు. రేషన్ డీలర్లు, దళారులు, సివిల్ సప్లై అధికారుల కు కళ్ళెం వేయాలంటే ప్రభుత్వం రేషన్ ద్వారా అందించే బియ్యం సామాన్యుడు తినే విధంగా రేటును పెంచినా సన్న బియ్యం అందించాలని సామాన్యుడు కోరుకుంటున్నాడు. పేదవాడు రేషన్ ద్వారా తీసుకున్న బియ్యం తినదానికి మక్కువ చూపి ప్రభుత్వానికి రుణ పడుతాడు. ప్రతి నెలా రేషన్ తీసుకొని తినలేక కేజీ 10రూపాయల చొప్పున దళారులకు అమ్ముకుంటున్నారు. అట్టి బియ్యం తిరిగి పాలీష్ తో కేజీ 3 5 రూపాయలకు సన్నబియ్యంగా మార్కెట్లో చెలామని అవుతున్నాయి. రేషన్ ద్వారా అందించే బియ్యం ప్రతి లబ్ధిదారులు తినే విధంగా ఉంటే ప్రభుత్వ సంకల్పం నెరవేరడంతో పాటు దళారుల దరిచేరకుండా అడ్డు కట్ట వేయ వచ్చని తెలంగాణ మెజార్టీ ప్రజల అభిప్రాయం.

### నార్సింగి మున్సిపాలిటీలో సమస్యల

### పరిష్కారానికి చొరవ : మున్సిపల్ ఛైర్మెన్ రేఖాయాదగిరి

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20) : నార్సింగి మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని నార్సింగి మున్సిపల్ ఛైర్మెన్ రేఖాయాదగిరి అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్ పరిధిలో ఉన్న గౌలిదొడ్డి వివేకానంద నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని నార్సింగి మున్సిపల్ ఛైర్పర్సన్ దార్గుపల్లి రేఖ యాదగిరి, విద్యుత్ శాఖ అధికారులు డి.ఈ శివశంకర్, ఏ.డి అంబేద్కర్, ఏఈ సందీప్ రెడ్డిలతో పర్యటించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# జియాగూడ మేకలమండి నిర్వహణను మెరుగుపర్చాలి

## రాష్ట్ర పురపాలకశాఖ ముఖ్యకారదర్శి దానకిషోర్‌కు ఆమండి అసోసియేషన్ అధ్యక్షుడు డి.అశోక్ లడ్డూ వినతి పత్రం



చార్మినార్, మేజర్ న్యూస్:జియాగూడ మేకలమండి నిర్వహణను మెరుగుపర్చాలని కోరుతూ రాష్ట్ర పురపాలకశాఖ ముఖ్యకారదర్శి దానకిషోర్ కు ఆమండి అసోసియేషన్ అధ్యక్షుడు డి.అశోక్ లడ్డూ వినతి పత్రం అందజేశారు. జియాగూడ మేకల నుండి నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగుతోందని, ఈ మేకల మండి నిర్వహణను మెరుగుపరిచేలా ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకోవాలని డి. అశోక్ (లడ్డూ) బృఎందం ఆ వినతిపత్రంలో కోరింది. మండిలో జీవం ఉన్న మేరల నిక్రయంతోపాటు అక్రమంగా మండి నిర్వహణ కొనసాగుతుందన్నారు. ఈ మేకల మండి ఆధునీకరణ ప్రాతిపదన పనులు కొనసాగడంలేదన్నారు. మేకల మండి నిర్వహణలో అక్రమాలు చోటు చేసుకునేలా కొందరూ జీహెచ్ఎంసీ అధికారులు వ్యవహారిస్తూ.. మండి అక్రమ నిర్వహకులకు చేయూతను అందిస్తున్నారని వారు ఆరోపించారు. మేకల మండి నిర్వహణ సక్రమంగా కొనసాగేలా జియాగూడ ఆర్యకటిక అసోసియేషన్ కు 33 ఏళ్లపాటు మండి కొనసాగించేలా లైసెన్సును వునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను పక్కన పెట్టి మండి నిర్వహణ అస్తవ్యస్తంగా నిర్వహించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని నినతిపత్రంలో కోరారు. జియాగూడ మేకల మండి నిర్వహణ సవ్యంగా కొనసాగేలా చూస్తామని ఈ మేరకు నూతన రాష్ట్ర వురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ తాము అందజేసిన వినతి పత్రం స్వీకరించిన సందర్భంగా తెలియజేశారని అసోషియేషన్ అధ్యక్షుడు డి.అశోక్ లడ్డూ వురానావూల్లో అసోసియేషన్ ప్రతినిధులు విఠల్, సజ్జన్, మన్మోహన్ లతో కలిసి వెల్లడించారు.

## ఐదు నెలలు కావస్తున్నప్పటికి నేటికి నెలసరి జీతాలకు నోచుకోని వి.ఆర్.ఏ.లు

**-చేతిలో డబ్బులు లేకపోయినప్పటికి జిల్లాలు దాటి విధుల్లో చేరి-విధుల నిర్వహణ**

**-తమకు జూనియన్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించారు సరే..... తమకు జీతాలు ఏవి!**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్రంలో చాలా ఏళ్లుగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న వి.ఆర్.ఏ.లు ఏదుర్కొంటున్న సమస్యలపై పలుమార్లు వారు రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకోగా, అందుకుగాను ఏట్టకేలకు ఆగస్టు నెలలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం వి.ఆర్.ఏ.లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతికి కల్పించి స్కేల్‌ను ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా వి.ఆర్.ఏ.లు చెప్పలేని ఆనందోత్సవంలో మునిగిపోయారు. పదోన్నతి సరే....పదోన్నతికి తగ్గ నెలసరి వేతనాలుమాత్రం వారికి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. వి.ఆర్.ఏ.లకు పదోన్నతి కల్పించి, ఐదు నెలలు కావ స్తుండడంతో, వారికి ఆర్థిక సమస్యలు పట్టిపీడిస్తుండడంతో, తమ బాధను ఏవరికి చెప్పుకోలేని పరిస్థితి నెలకుంది. వి.ఆర్.ఏ.లకు పదోన్నతి కల్పించడంతో, ఇతర జిల్లాలనుంచి నగరంలోని పలు మండల,ఆర్డీవో కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. చేతిలో చిల్లి గవ్వలేకపోవడంతో,తాము అప్పులుచేసి,విధులు నిర్వహిస్తున్నామని,అప్పు ఇచ్చిన వారుసైతం తమను వేధింపులకు గురిచేస్తున్నారని,వారి బాధను తట్టుకోలేకపోతున్నామని,తమకుమాత్రం పదోన్నతి కల్పించారుగాని,ఎంప్లాయ్ ఐ.డి. కార్డునుసైతం జారీ చేయకపోవడంతో, తాము అప్పు ఇచ్చిన వారికి సరియైన భరోసా ఇవ్వలేకపోతున్నామని వి.ఆర్.ఏ.లు తమ గోడును వెళ్ళదీసుకుంటున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నైనా తమకు రావల్సిన పెండింగ్ నెలసరి జీతాలను వెంటనే అందజేస్తారనే గొప్ప ఆశతో వి.ఆర్.ఏ.లు ఏదురుచూస్తున్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం వి.ఆర్.ఏ.ల జీతాలపై కనికరించి, వారికి సత్వరమే పెండింగ్ జీతం డబ్బులను చెల్లించి, ఆదుకుంటుందా....లేకపోతే, పాత ప్రభుత్వం లాగే,వారి జీతాలను పెండింగ్‌లో పెడుతుందా....! వేచిచూడాలి.

## ఎన్నికల కోడ్ ముగిసినా.... ఎన్నికల్లో విధులు నిర్వహించిన అధికారులకు-ఉద్యోగులకు గౌరవ వేతనం ఎప్పుడు.....?

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅసెంబ్లీ సాధారణ ఏన్నికల నిర్వహణకోసం రాష్ట్ర ఏన్నికల కమీషన్ ప్రభుత్వ అధికారులను,ఉద్యోగులను అత్యవసర పని నిమిత్తం వారిద్వారా అదనంగా విధులను నిర్వహించుకుంటుంది. అందుకుగాను రాష్ట్ర ఏన్నికల కమీషన్ ప్రతి రోజుకుగాను గెజిటెడ్ అధికారికి,నాన్ గెజిటెడ్ అధికారులకు,నాల్గవ తరగతి ఉద్యోగులకు కొంతమేరకు గౌరవ వేతనాన్ని అందజేస్తారు. అందుకుగాను ఏన్నికల విధుల్లో విధులు నిర్వహించిన గెజిటెడ్ అధికారికి ప్రతి రోజుకు రూ.400లు,నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు రూ.300లు, నాల్గవ తరగతి ఉద్యోగులకు రూ.200ల చొప్పున తగిన గౌరవ వేతనం ఇచ్చేందుకు రాష్ట్ర ఏన్నికల కమీషన్ తగిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రాష్ట్ర ఏన్నికల కమీషన్‌మాత్రం ఏన్నికల కోడ్ పూర్తిగా ముగిసేవరకు,ఏన్నికల్లో విధులు నిర్వహించిన వారందరికి ఏన్నికల కోడ్ పూర్తి అయిన వెంటనే వారికి అందజేసే గౌరవ వేతనాన్ని అందజేయాలి. అయితే రాష్ట్ర ఏన్నికల కమీషన్‌మాత్రం ఇంకా నిద్రమత్తులోనే ఉన్నట్లు ఉంది. ఏందుకంటారా....!ఏన్నికల కోడ్ ముగిసిపోయినప్పటికి, ఏన్నికల విధుల్లో విధులు నిర్వహించిన వారికి నేటికి గౌరవ వేతనం లభించని దుస్థితి నెలకుంది. దీంతో ఏన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు,ఉద్యోగులుమాత్రం ఉదయంనుంచి అర్ధరాత్రివరకు విధులు నిర్వహించినప్పటికి,ఇచ్చే కొద్దిపాటి గౌరవ వేతనం డబ్బులుసైతం ఏన్నికల కోడ్ ముగిసినప్పటికి నేటికి తమకు గౌరవ వేతనం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఏన్నికల్లో విధులు నిర్వహించినందుకు వచ్చే కొద్దిపాటి గౌరవ వేతనం దేనికైనా ఖర్చులకు అవసరం అవుతాయనే వారి ఆశల్లో నిరాశమాత్రం మిగిలింది. ఇప్పటికైనా రాష్ట్ర ఏన్నికల కమీషన్ అధికారులు వెంటనే స్పందించి, ఏన్నికల విధులను ఎంతో శ్రమించి విధులు నిర్వహించిన వారందరికి తక్షణమే ఏన్నికల గౌరవ వేతనాన్ని అందజేసి,వారి కష్టానికి తగ్గ ఫలితాన్ని అందించవల్సిన బాధ్యత ఏన్నికల కమీషన్‌దే. పార్లమెంట్ ఏన్నికల కోడ్‌కూడ వస్తున్నందున,అసెంబ్లీ ఏన్నికల్లో విధులు నిర్వహించిన వారికి సత్వరమే గౌరవ వేతనాన్ని అందిస్తే,వారుకూడ ఎంతో సంతోషపడతారు. ఈ విషయంలో రాష్ట్ర ఏన్నికల కమీషన్ ప్రత్యేక చొరవ తీసుకుని,తగిన నిర్ణయం తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉంది.

## బౌద్ధనగర్‌లో పరిమితులను మించి పెంట్ హౌస్ నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అదుపు లేకుండా పోయింది. నిర్మాణదారులు, బిల్డర్లు, స్థానిక నాయకుడిని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా పరిమితులను మించి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. బౌద్ధనగర్ రోడ్‌నెం.3లో పరిమితులను మించి ఇష్టానుసారంగా పెంట్‌హౌస్‌ను నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నాలా గోడ నిర్మాణంపై నిర్లక్ష్యం వద్దు

**కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ బుధవారం హిమాయత్ నగర్ లోని ఆదర్శ బస్తీ స్ట్రీట్ నెంబర్ 14 , స్ట్రీట్ నెంబర్ 15,దత్త నగర్ బస్తీలలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఈ బస్తీలను ఆనుకొని ప్రవహిస్తున్న నాలాను పరిశీలించారు. బస్తీల రక్షణ కోసం నిర్మిస్తున్న నాలాగోడను త్వరగా పూర్తిచేసి బస్తీ ప్రజలను కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పనులు సకాలంలో పూర్తి చేస్తే ప్రజలను నాలా బాధల నుండి కాపాడవచ్చు అని వివరించారు. అసంపూర్తిగా ఉన్న నాలాగోడను ఎన్నికలు ముగిసినందున, మిగిలిన పని సత్వరమే చేపట్టి ఆదర్శ బస్తీ , దత్త నగర్ ప్రజలకు అధికారులు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారి ఉషా దేవి, శంకర్, అరుణ కుమారి, మున్సిపల్ ఏసిపి వీరస్వామి, బస్తీ వాసులు నందు, వసీం, యూసుఫ్ పాల్గొన్నారు.

## బిగ్ బాస్ నిర్వాహకులపై పోలీస్ కేసులు నమోదు చేయాలి

**- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బంజారా హిల్స్ ప్రధాన రహదారి, బిగ్ బాస్ స్టూడియో వద్ద విధ్వంసం సృ ఎష్టించిన దోషులులతోపాటు బిగ్ బాస్ నిర్వాహకులపై కూడా పోలీస్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.. సభ్యసమాజం తలదించుకునేలా అశ్లీలతతో కూడిన సన్నివేశాలను బిగ్ బాస్ షో లో ప్రదర్శించడం సమాజానికి హానికరం అని అన్నారు. బిగ్ బాస్ రియాల్టీ షో తగాదాలు, గొడవలు మరియు అశ్లీల స్థాయికి పర్యాయపదంగా ఉందని, కుటుంబ సభ్యులతో కలిసి ఈ షో చూడడం సాధ్యమా అని ప్రశ్నించారు. మన దేశ సాంప్రదాయ మరియు సాంస్కృఎతిక విలువలను కించపరిచేవిదంగా బిగ్ బాస్ రియాల్టీ షో ప్రసారం చేస్తున్నారని, టీవీ షోలు ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ ఫౌండేషన్ మార్గదర్శకాలను పాటించడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బిగ్ బాస్ రియాల్టీ షో ను నిషేదించాలని ఈ.టి. నరసింహ డిమాండ్ చేసారు.

## రాజనందిని మెటల్ లిమిటెడ్., కేఈఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఓరియంట్ కేబుల్స్ ఇండియా నుండి రూ. 111 కోట్లు విలువైన ఆర్డర్‌ను పొందండి

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : రాజనందిని మెటల్ లిమిటెడ్ రూ. 111.42 కోట్లు కే. ఈ .ఎస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఓరియంట్ కేబుల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డైల్మర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, పారామౌంట్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్, స్వర్న్ ఇన్‌ఫ్రాటెల్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతర వాటి నుండి .అంతకుముందు, 30 సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో, కంపెనీ కార్యకలాపాల ద్వారా ఆదాయాన్ని రూ. 333.10 కోట్లు, పి. ఏ . టి 6.50 కోట్లతో వస్తోంది.రాజనందిని మెటల్ లిమిటెడ్ కాపర్ రాడ్, అనీల్డ్ బేర్ కాపర్ వైర్, ఫైన్ కాపర్ వైర్, మల్టీ స్ట్రాండెడ్ కాపర్ కేబుల్స్, బంచ్డ్ కాపర్ వైర్, సబ్‌మెర్సిబుల్ వైర్లు మరియు ఫ్లాట్ కేబుల్స్ అలాగే హౌస్ వైర్లు వంటి వివిధ ఉత్పత్తులలో డీల్ చేస్తుంది. దీని క్లయింట్‌లలో స్టీల్, ఆటోమోటివ్, లైట్/హెవీ ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్, కెమికల్ మరియు ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ రంగానికి చెందిన ప్రముఖ పేర్లు ఉన్నాయి.అత్యంత అధునాతన సాంకేతికత మరియు దిగుమతి చేసుకున్న యంత్రాల వినియోగంతో, రాజనందిని మెటల్ లిమిటెడ్ హై-గ్రేడ్ కాపర్ కంటిన్యూయస్ కాస్టింగ్ రాడ్‌ల తయారీలో అగ్రగామిగా ఉంది, ఇది ఏకరీతి అధిక విద్యుత్ వాహకతను కలిగి ఉండటమే కాకుండా విద్యుత్ శక్తి మరియు సిగ్నల్‌లను నిర్వహించడంలో గరిష్ట సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది.ఉత్పత్తి ప్రక్రియలో నాణ్యమైన రాగి ముడి పదార్థాన్ని ఉపయోగించడం ద్వారా, ఉత్పత్తి చేయబడిన రాడ్‌లు వివిధ అంతర్గత నాణ్యత పరీక్ష పారామితులను దాటాలి. ఈ ప్రక్రియ తర్వాత మాత్రమే తుది రాడ్ ప్యాకేజింగ్ యూనిట్‌కు చేరుకుంటుంది, ఇక్కడ ప్రొఫెషనల్ ప్యాకేజింగ్ చేయబడుతుంది, తద్వారా కాయిల్ ఇతర బాహ్యతల నుండి సురక్షితంగా ఉంటుంది. రాజనందిని మెటల్ లిమిటెడ్ యొక్క అత్యుత్తమ నాణ్యత నిరంతర కాస్టింగ్ రాడ్‌లు అద్భుతమైన మృఎదువైన ఉపరితలాలతో పాటు అధిక స్థాయి డ్రాయింగ్ సామర్థ్యాలను కలిగి ఉంటాయి.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించాలి : సాహిత్యం పరిషత్ సంఘటన కార్యదర్శి భాస్కరయోగి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 20) ః గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జాతీయ సాహిత్యం పరిషత్ సంఘటన కార్యదర్శి డా.భాస్కర యోగి అన్నారు. చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు గొప్పవన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవాలందించారన్నారు. ప్రతి ఒక్కరు పారిశుద్ధ్య కార్మికులను గౌరవించి వారి సేవలను గుర్తించాలన్నారు.

**IN THE COURT OF THE 10th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD**

O.S.No. 4079 of 2023

Between:

Brij Gopal Rathi& Others ...Plaintiff

AND

All Concerned & Another ...Defendants

To,

All Concerned

Whereas the above named plaintiff has instituted the above case to declare the plaintiffs herein as the legal heir of deceased late Sri.BankatlalRathi& late Smt.Sarju Bai. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 26-12-2023 at 10.30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

// By Order of the Court //

**SURESH KUMAR BANG**
**SANCHIT KUMAR BANG**
**SHOBIT KUMAR BANG**
**ABHISHEK BALDWA**
Advocates
Unit No.C-405 & 406, 4th Floor,
UPASANA, Ahuja Estate,
4-1-970, Abids, Hyderabad
Ph.9246224332

# ఘనంగా ధర్బారన్యేశ్వరా స్వామి వారి శనిపేయర్చి ఫెస్టివల్ వేడుకలు

## ▶▶ లక్షన్నర మందికి అన్న ప్రసాద వితరణ ▶▶ ఐ కేర్ నిర్వాహకులు నందనంపాటి రామాంజనేయులు





కాప్రా, మేజర్ న్యూస్ :పాండిచ్చేరి లోని కరాయికల్ జిల్లా తిరునల్లార్ లోని శ్రీ ధర్బారన్యేశ్వరా స్వామి దేవస్థానం శ్రీ శనేశ్వరా భగవాన్ స్థలంలో మంగళ, బుధవారాలలో శనిపేయర్చి ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఈసీఐఎల్ చౌరస్తాలోని సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ ప్రైవెట్ లిమిటెడ్, తులసమ్మ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తధ్వర్యంలో లక్ష 50 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ, సోలిస్ కంటి ఆసుపత్రి చైర్మన్ రాము, మాజీ లేబర్ కమీషనర్ శ్రీనివాస్, విహెచ్ పి ఇంచార్జీ రాఘవులు, ప్రముఖ పారిశ్రమిక వేతలు ముప్పవరపు సురేష్ బాబు, భరత్ షా(బెలిజ్జియం), సురేష్, ప్రముఖ ఆడిటర్ శివరాం, హెల్త్ అడ్డా హాస్పిటల్స్ కోటేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సోలిస్ కంటి సిబ్బందితో పాటు వెయ్యి మంది వాలంటీర్లు పాల్గొన్నారు. రెండు రోజులుగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వీరామంగా పాండిచ్చేరి ప్రభుత్వ అధికారుల సహకారంతో జరుగుచున్నది. పోలీస్ అధికారులు విజయేందర్ రెడ్డి, చంద్రశేఖర్, గజేందర్ తదితరులు బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహకరించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ మాట్లాడుతూ శనిపేయర్చి ఫెస్టివల్ సందర్భంగా లక్షలాదిమందికి అన్నదాన కార్యక్రమం చేపట్టిన సోలిస్ ఐ కేర్ నిర్వాహకులు నందనంపాటి రామాంజనేయులు అభినందించారు. రెండున్నర సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఉత్సవాలలో భక్తులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అన్నారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో శ్రీనివాస్ వాసు దేవ్‌కు అరుదైన గౌరవం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా తాడే-పల్లిగూడెం బుద్ధాల కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ ఐఎస్ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్ర కవులు, సాహితీ వేత్తలు దాదాపు 1200 మంది పాల్గొన్న ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు శనివారం ఉదయం నుండి ఆదివారం సాయంత్రం వరకు దాదాపు 33 గంటల 33 నిమిషాల 33 సెకండ్స్ లో కళలు, సాహిత్య రంగాల్లో వరల్డ్ రికార్డు పొందే దిశగా ఘనంగా నిర్వహించారు. జాతీయ మహాసభ సంచాలకులు శ్రీనివాస్ వాసుదేవ్ ను గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సాహిత్య పోటీల్లో ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపిక ను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ రమావతి అందించి ఘనంగా సన్మానించారు. దక్కిన ఈ అరుదైన అవకాశానికి హన్మకొండ ప్రముఖ సాహితీ వేత్తలు, కవులు శ్రీనివాస్ వాసుదేవ్ ప్రశంసించి అభినందనలు తెలిపారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బండి రమేష్

## బండి రమేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మియాపూర్ లోని తన పార్టీ కార్యాలయంలో బండి రమేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకు వచ్చేందుకు కృాఎషిచేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్త కృాఎషి చేయడం వల్లే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అదే స్థాయిలో రెట్టింపు పనిచేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా చూసే బాధ్యత కూడా ప్రతి కార్యకర్తపై నాయకులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి దినేష్ , గంటా శ్రీనివాస్ ,ర్ష్మే , నలిని కాంత్, రాజేష్ , కర్రమ్మ , స్వరూప, వాజిద్ పాషా, నహీం, మహమ్మద్ కాజా, రామ్ మోహన్ రావు, నాగేశ్వరరావు ,యాదగిరి, చంద్ర ,భాస్కర్, భరత్ ,పని కుమార్, మధు, రమేష్, కృాఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ల రామకృష్ణ హామీని నెరవేరుస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : తొలగించిన 26 బీసి కులాలను తిరిగి బీసి జాబితాలో చేరుస్తానని కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేరుస్తానని ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారని తెలంగాణ రాష్ట్ర తొలగించిన 26 బీసి కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ళ రామకృాఎష్ణ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం డిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతడ్డి నివాసంలో సంఘం ప్రతినిధులతో కలసి బొకేను అందజేసి, తమకు ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ వినతిపత్రం ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్షతతో తొలగించిన 26 బీసి కులాలను తిరిగి బీసి జాబితాలో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. 1952లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందునుండే తొలగించిన 26 బీసి కులాలు తెలంగాణాలోని అన్ని జిల్లాల్లో నివసిస్తున్నారనే విషయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. గత 9 ఏండ్లుగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ తన విక్రాఎత చేష్టల కారణంగా నేడు తొలగించిన 26 బీసి కులాల వారు ఓసిలుగా ఉన్నారని ఆవేధన చెందారు. వారి పిల్లలు విద్య ,ఉద్యోగ విషయాల్లో రిజర్వేషన్లు దక్కక తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి 26 బీసి కులాలను తిరిగి బీసి జాబితాలో చేర్చి వారికి ఉజ్వల భవిష్యత్తు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. దీని పై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టో తెలిపిన మాదిరిగా తొలగించిన 26 కులాలను తరిగి బీసి జాబితాలో చేర్చందుకు కట్టు బడి ఉన్నామని ,త్వరలో ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చావడని రామకృాఎష్ట పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నేతలు పరుశురామ్,చతుర్,భుజ్,అప్పు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో బుధవారం టి.ఎన్.జి.ఓ.స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ వి. డేవిడ్,కోశాధికారి ఎస్.డి. ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్‌మస్ పండుగ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,పాస్టర్ ప్రేమ్‌కుమార్,అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఏగ్జామినేషన్ నర్సింగ్‌రావుతోపాటు యూనిట్ ప్రతినిధులందరుకల్సి క్రిస్మస్ పండుగ కేక్‌ను కట్‌చేసి,అందరికి క్రిస్‌మస్ పండుగ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. జిల్లా నేతలు విక్రమ్‌కుమార్,సభ్యులు శంకర్,యూనిట్ సభ్యులు ముజాహిద్ అలీ, ఠాకూర్, మెయునుద్దీన్, రమేష్, సూర్య, మీర్జా, సుదర్శన్, శివ, అరుణ,లావణ్య,జేమ్స్,డేవిడ్ రతన్, విజయ్‌రావు,రాకేష్,రాణి,రేణుకా,సునీల్,జి. రాజ్‌కుమార్,విజయలయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సదరం ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది వికలాంగులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి- అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసాఫ్ట్‌వేర్ ఆప్‌డేషన్‌లో భాగంగా సదరం ఆన్‌లైన్ స్లాట్‌ల బుకింగ్‌ను తాత్కలికంగా నిలిపివేయడం జరిగిందని, ఈ ప్రక్రియను తిరిగి ఆదన్‌లైన్ స్లాట్‌ల బుకింగ్ ప్రక్రియను ఈనెల 21వ తేదినుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు, అర్హులైన వికలాంగులందరు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. సదరం సర్టిఫికేట్‌ను పొందించేందుకు అన్ని రకాల అర్హత కలిగిన వికలాంగులకు ఆన్‌లైన్‌లో స్లాట్‌లను బుక్ చేసుకునే అవకాశంను కల్పించడం జరిగినందున,ఈ అవకాశాన్ని అర్హులైన వారందరు తప్పని సరిగ్గా పూర్తిగా వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి కేవలం 2.45 లక్షల ఎకరాల ఆయకట్టును మాత్రమే పెంచడం ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతికి పరాకాష్టగా నిలిచిందని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జి మహమ్మద్ అబ్దుల్లా అజీజ్, హైదరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ జన్నత్ బేగం ,మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ రాథోడ్ దిలీప్ కుమార్ లు మాట్లాడారు. కాగ్ రిపోర్టు రూ.33 వేల కోట్లతో ప్రాజెక్టును పూర్తి చేయవచ్చని వివరిస్తే, కాదని బిఆర్ఎస్ ప్రభుత్వం 1,30,000 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. మరోవైపు విద్యుత్ పేరిట రూ.3600 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. మల్లన్న సాగర్ 14 ముంపు గ్రామాలకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నుండి ఎల్లంపల్లి కి రావలసిన నీటిని, మేడిగడ్డ నుంచి అన్నారం, ఎల్లంపల్లి మీదికి డిజైన్ల మీద డిజైన్లు చేసి ప్రజాధనాన్ని వృాఎధా చేశారని ఆవేదన చెందారు. కమీషన్ల కోసం ప్రజాధనాన్ని వృాఎధా చేసిన కెసిఆర్ కుటుంబం పై తాము అధికారంలోకి వస్తే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు.



చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకుడు బుడిగే ప్రభు గౌడ్ అమ్మ గారు లక్షమ్మ ను బుధవారం సూర్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలు సుకున్న స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఆరోగ్య పరిస్థిని అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాప్రా, మేజర్ న్యూస్ :

## వనస్థలిలో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా

▶▶ నాణ్యమైన వస్త్రాలు - ఆకట్టుకునే హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ▶▶ చేనేత వస్త్రాలను ఆదరించండి - కళాకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించండి ▶▶ ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా అందానికి అందంతో పాటు హుందాతనానికి అనువుగా ఉంటుందని అలాంటి చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కళాకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. వనస్థలిపురంలోని గణేష్‌టెంపుల్ – రైతు బజార్ రహదారిలో ఉన్న హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా వస్త్ర ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటుందని మేళాలో వస్త్ర ప్రియులు సందడి చేస్తున్నారని వారు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన చేనేత వస్త్రాలతో పాటు అన్ని రకాల హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయని ఆదరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైన ర్ బ్లౌజెస్, లక్నో చికాన్, బెనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇతర రకరకాల అందమైన వస్తువులు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. నాణ్యమైన వస్త్రాలు, చేతి వృత్తులకు నిలయమైన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలను సందర్శించి చేనేత కళాకారులకు చేయూత అందించాలని ఈ సందర్భంగా మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలియజేశారు.

## విబంధనలకు విరుద్ధంగా వెలసిన వైన్ షాపును తొలగించాలి : దెంది శశిధర్ రెడ్డి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ జడ్పీ రోడ్ శ్రీ రమణ కాలనీలో నెలకొన్న రాజ్ లిక్కర్ మార్టును తొలగించాలని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గుడి, విద్యాలయాల సమీపం లోఎటువంటి మద్యపాన విక్రయాలు జరప వద్దని నిబంధనలు సూచిస్తున్నాయి. అటువంటి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన లిక్కర్ మార్టును తొలగించాలని సంబంధిత ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికే బెల్టు షాపులపై ఉక్కు పాదం మోపిందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ సర్కార్ లక్ష్యమన్నారు. నిత్యం కాలనీవాసుల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఇటువంటి షాపులు నిర్వహిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవ కాశాలు ఎక్కువ అని ఆయన అన్నారు. ఒకరి లాభం మరొకరికి చేటు కాకూడదని వైన్ షాప్ యజమానులను సూచిస్తూ హితవు పలికారు. గత కొన్ని రోజులుగా కాలనీవాసులు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని , ఇక్కడి నుంచి షాపును తరలించే వరకు వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. శ్రీ రమణ కాలనీకి ఆనుకొని స్లం ప్రాంతమైన నందనవనం కాలనీ ఉందని, నిత్యం గుట్కా సేవిస్తూ గొడవలు సృష్టించుకోవడం వారికి షరామాములుగా మారిందన్నారు. దానికి తోడు సమీప ప్రాంతంలో వైన్ షాప్ తోడైతే మందుబాబుల ఆగడాలు ఎక్కువైతాయని ఆయన ఆరోపించారు. అధికారులు సానుకూలంగా స్పందించి కాలనీవాసుల అభ్యర్థనను స్వీకరించి షాపును తొలగించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి, కాలనీవాసులు గోవర్ధన్ ,కృష్ణారెడ్డి ,రామ్ గౌడ్ ,ప్రసాద్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాన్యూల్స్ ఇండియా ఫార్మా సంస్థకి బంగారు పథకం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలంగాణ స్టేట్ రెన్యూయబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 2023 అవార్డుల ప్రధానోత్సవం విశ్వేశ్వరయ్య భవన్లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చందన్ మిత్రా అవార్డులను ప్రధానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో ప్రముఖ ఫార్మా సంస్థ గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ బుధవారం జరిగిన తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ 2023 లో ప్రథమ స్థానం గోల్డ్ అవార్డు గెలుచుకుంది. కంపెనీ ప్రతినిధులు బంగారు బాబు భాగవతుల జియం ఇంజనీరింగ్ చెల్లూరి వెంకటేశ్వర రావు ఏజీయం ఎలక్ట్రికల్ అవార్డు అందుకున్నారు. సంస్థ గత వార్షిక సంవత్సరం 2022–23 లో 27.48 లక్షల యూనిట్ల విద్యుత్ కర్బన ఉద్గారాలను నివారించడం లో సఫల మైంది. ఇందులో గ్రాన్యుల్స్ సంస్థ సిఎండి డాక్టర్ చిగురుపాటి కృష్ణ ప్రసాద్ పర్యావరణ హిత ఉత్పత్తులు విజన్ వల్లనే ఈ అవార్డు సాధించగలిగామని సంస్థ ప్రతనిధులు చెప్పారు.

## చీరకట్టు మగువ అందానికే హుందాతనం : సుమ కనకాల

**కంచి ఉదయాక్షిని ప్రత్యేక కలెక్షన్‌ను ఆవిష్కరించిన యాంకర్ సుమ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: కాకతీయ హిల్స్ లోని కాంచివురం నైరా సిల్క్స్ లో ప్రఖ్యాత యాంకర్ సుమ కనకాల బుధవారం కంచి ఉదయాక్షిని ప్రత్యేక కలెక్షన్ ను మాదాపూర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమ కనకాల ఇక్కడి పట్టు ను చీరలను వెరైటీలను తిలకిస్తూ, వాటి డిజైన్స్ ను, తయారీ విధానం వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కారులు ప్రత్యేకంగా నేసిన కంచి పట్టు చీరలు, వాటి రంగులు మాటల్లో వర్ణించలేనంత అందంగా, అద్భుతంగా ఉన్నాయన్నారు. చేనేత చీరకట్టు..మగువ అందానికి మరింత అందాన్ని ..హుందాతనాన్ని ఇనుమడింపజేస్తుందన్నారు. నైరా సిల్క్స్ నిర్వాహకులు మాట్లాడుతూ కంచి పట్టు వస్త్రాలను అందించడంలో ప్రత్యేకతను కలిగి, కంచి వీవర్స్ తో ప్రారంభించిన తమ నైరా లో విభిన్నమైన ఫాన్సీ చీరలు అందించడంలో కూడా మరో ప్రత్యేక అన్నారు.

# అభివృద్ధి పనులు...



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం లోని రాంనగర్ డివిజన్ రిశాల గడ్డలోని ఫైర్ స్టేషన్ లైన్లో మరియు రాంనగర్ మెయిన్ రోడ్ లో 10 లక్షల వ్యయంతో శివరేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ స్థానిక కార్పొరేటర్ రవి చారి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, ఎర్రం శేఖర్, కొండమడుగు మధు, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సుధాకర్ గుప్తా, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ , దీన్ దయాల్ రెడ్డి, రవి యాదవ్, భాస్కర్, సందీప్, మురళి, శ్రీనివాస్, వాటర్ వర్క్స్ బిజిఎం మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించిన మలబార్ గోల్డ్




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఉండడం వినియోగదారులకు నమ్మకంతో వస్తువులు అందించడం వల్లనే మలబార్ గోల్డ్ ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించిందని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం పి అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలోని ర్యాండ్ రిఫైనరీ నుండి 100శాతం ట్రై చేయగలిగిన ర్యాండ్ ప్యూర్ బంగారాన్ని సేకరించడం ద్వారా ఎథికల్ సోర్సింగ్ పట్ల తమ నిబద్ధతను చాటి చెప్పిందని అన్నారు. 100 శాతం ట్రేస్ చేయగల ర్యాండ్ ప్యూర్ బంగారాన్ని సరఫరా చేయడానికి ప్రపంచంలోని అగ్రగామి బంగారు , వెండి రిఫైనరీలో ఒకటైన ర్యాండ్ ప్యూర్‌భాగస్వామ్య ఉడంబడిక చేస్తుందని తెలిపారు. ర్యాండ్ రిఫైనరీ సి ఎఫ్ ఓ సుబ్రహ్మణ్యం, మలబార్ గోల్డ్ డైమండ్స్ సీనియర్ అధికారి సమక్షంలో ర్యాండ్ రిఫైనరీ సీఈఓ ప్రవీణ్ బైద్యనాథ్ చేతుల మీదుగా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ డైరెక్టర్ శ్యామలాల్ అహ్మద్ స్వీకరించారు.

# బాలల ఆటా..పాటా..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అయ్యప్ప దేవాలయం న్యూ బోయినపల్లి లో రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ శిష్యులు సంప్రదాయ నృత్యాలతో సంగీతంతో అలరించారు.బాలాలను అభినందించి నిర్వాహకులు మేమెంటోలను ప్రదానం చేశారు.అకాడమీ 9వ ప్రదర్శన ఇది.రాగ రంజని (అకాడమీ డైరెక్టర్) ను ఘనంగా సత్కరించి మెమెంటో ప్రదానం చేశారు.రాగ రంజని ఇది 84వ అవార్డు.అనిల్ కుమార్ (తబలా ఆర్టిస్ట్)బాలల ఆటా పాట సంగీతానికి ప్రదర్శనకు దోహదపడ్డారు.అనిల్ కుమార్ ను రాగ రంజని అభినందించారు.రాగ రంజని ప్రదర్శన అలరించింది.

# ఘనంగా మంథన్ స్కూల్ వార్షికోత్సవం







హైదరాబాద్, మేజర్‌న్యూస్ :అంతర్జాతీయ స్కూల్స్ గ్రూపునకు చెందిన 'మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్' వార్షికోత్సవ వేడుకలు తెల్లాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ స్కూల్స్ 21 దేశాల్లో 77 బ్రాంచ్ లను కలిగి ఉంది. జూనియర్ కేజీ నుంచి మూడో గ్రేడ్ వరకు 'ప్రతిబింబ్' పేరుతోనూ, నాలుగో గ్రేడ్ నుంచి పన్నెండో గ్రేడ్ వరకు 'రంగ మంథన్' పేరుతోనూ వేడుకలు జరిగాయి. సంవత్సరం అంతా తరగతి గదిలో జరిగే విషయాలను ప్రతిబింబ్ లో తెలియజేశారు. సంగీతం, నృత్యం, రంగస్థలం, క్రీడలు, కళలకు సంబంధించిన వాటిని రంగ మంథన్ లో ప్రదర్శించారు. భారతీయ ఆటలు, జీవిత దశలను 'తమాషా' లో ఆవిష్కరించారు. లైవ్ పెయింటింగ్ ద్వారా థియేటర్లో ఉన్న ఒక యువకుడి గురించి కథ రూపంలో చెప్పారు. 'యుగాలలో వినోదం' అనే మ్యూజిక్ స్కిట్ లో గ్రాంఫోన్ నుంచి మొబైల్ ఫోన్ వరకు కాలం ఎలా గడిచిందో చూపించారు. 'భారత దేశ స్వర్ణయుగం' అనే రంగంలో దేశ చరిత్ర గొప్పతనాన్ని నాటకం, నృత్యం, సంగీతం రూపంలో చూపించి ఆకట్టుకున్నారు. చివరగా మ్యూజిక్ విద్యార్థులు వివిధ రకాల శబ్దాలు, రిథమ్ లను వినిపించారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఈ నాలుగు రోజుల ఈవెంట్స్ లలో 1850 మంది విద్యార్థులు ఎనిమిది షోలలో తమ టాలెంట్ ను ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ ప్రతి ప్రదర్శనలోనూ స్పష్టంగా కనిపించిందన్నారు. ఇది పాఠశాల తాలూకా శక్తివంతమైన, చైతన్యవంతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల అద్వితీయ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా.. విద్యార్థుల సామూహిక శక్తిని సూచిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు వేల మంది పాల్గొన్నారు. మరింత సమాచారం కోసం.. మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ (ఐ ఎస్ పీ)లో ఒక భాగం. 21 దేశాలలో 77 పాఠశాలలతో గ్లోబల్ కమ్యూనిటీగా ఉంది. సామాజిక అవగాహన, బాధ్యత గల పౌరులను నిర్మించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. మంథన్ అనేది పిల్లలు వ్యక్తులుగా ఉండటానికి భయపడకుండా.. వారి కమ్యూనిటీలలో సానుకూల ప్రభావాన్ని సృష్టించడం నేర్చుకునే ప్రదేశం. పాఠశాల దృష్టి విద్యను అందించడం, పిల్లల శ్రేష్ఠతను సాధించడంలో సహాయపడటం, పిల్లల సహజమైన ఉత్సుకతను పెంపొందించడం.

# ప్లాట్ ఫామ్ 65లో క్రిస్టమస్ వేడుకలు

▶▶ పండగ వాతావరణంలో ప్లాట్ ఫామ్ 65 ▶▶ ప్రత్యేక రుచులతో ఆహ్వానం

▶▶ వినోదాత్మక కార్యక్రమాలతో స్వాగతం ▶▶ ఔత్సాహితులకు డ్రాయింగ్ పోటీలు ▶▶ విజేతలకు బహుమతులు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్లాట్ ఫామ్ 65లో సెమీ క్రిస్టమస్ వేడుకలకు సిద్ధమైంది. ఔత్సాహిక కస్టమర్లను ఆకర్షించేందుకు సరికొత్తదనంతో రూపుదిద్దుకుంటుంది. డిసెంబర్ 15వ తేదీ నుండి ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ తన వేదికను శీతాకాలపు మనీ లాటరింగా మార్చింది. అతిథులకు ఆనందం పండుగ అలంకరణ సంతోషకరమైన కార్యకలాపాలతో నిరంతర అనుభవాన్ని అందిస్తోంది. 11 శాఖలు ఉండగా ఈ గొప్ప వేడుకలు లో పాల్గొంటున్నాయి. క్రిస్టమస్ సందర్భంగా నిర్వహించే ప్లాట్ఫామ్ 65లో నక్షత్రాలు వంటి మనోహరమైన ఆభరణాలు అలంకరించబడిన పండుగ సెల్ఫీ ఫ్రేమ్ అందంగా అలంకరించబడింది. క్రిస్టమస్ వేడుకకు కేంద్ర బిందువుగా నిలిచింది. ప్లాట్ ఫామ్ 65 లో అంకితభావంతో ఉన్న బృందంతో క్రిస్టమస్ టోపీలతో క్రిస్టమస్ నేపథ్యం ధరించి చైతన్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ప్రముఖ సీక్రెట్ శాంతా ప్రధాన వేదికగా పిల్లల కోసం క్రిస్మస్ డ్రాయింగ్ ని అందిస్తుంది. ఇలా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో పాల్గొనే కులకు బహుమతులు ఇచ్చేందుకు సంస్థ రెడీ అయింది. ప్లాట్ ఫామ్ 65 లో కార్పొరేట్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ బండారు నిపుణుల మార్గదర్శకంలో అన్ని శాఖల్లో ఈ కార్యక్రమాలు సీజన్ అంతట అందిస్తోంది. ప్లాట్ ఫామ్ 65 వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ సద్గున్ పాథా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్లాట్ ఫామ్ 65 సంస్థలు అందించే ఒక వంటకాల స్టేషన్ ను ప్లాట్ ఫామ్ 65 నిలుస్తుందన్నారు. వేడుకల సందర్భంగా కుటుంబాలు స్నేహితులు ఆహార ప్రియులు ఒకచోట చేరడానికి అనువైన వేదిక అన్నారు ప్లాట్ ఫామ్ 65 వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ మాట్లాడుతూ ప్లాట్ఫారం 65 లో కేవలం భోజన అనుభవం మాత్రమే కాకుండా ఒక పండుగ గమ్యం ఇక్కడ ప్రతి భోజనం ఒక వేడుక ప్రతి అతిథి మా ఆనందకరమైన వంటకాల ప్రయాణంలో భాగమన్నారు. ఈ క్రిస్టమస్ వేడుకలు మరువురాని రైడ్ కోసం మాతో చేరండి నవ్వులు రుచులు సీజన్ యొక్క స్ఫూర్తి నిండి ఉంటుందన్నారు. ప్లాట్ ఫామ్ 65 సుదీర్ఘమైన పండగ ఆనందాన్ని అందించడానికి కట్టుబడి ఉందని ఇక్కడ కుటుంబాలు స్నేహితులు కలిసి శాశ్వత జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు అన్నారు. కొనసాగుతున్న పండుగ అలంకరణలు అంకితభావంతో సంతోషకరమైన సిబ్బంది ఆకర్షణీయమైన కార్యకలాపాలు కలయిక కు వేదికగా ఈ క్రిష్టమస్ సంబరాలు శాశ్వతమైన ప్రత్యేక అనుభవాన్ని మారుస్తుంది అన్నారు.



## బాక్సాఫీస్ విజయాలు, మమ్ముట్టి యొక్క సినిమాటిక్ క్రానికల్స్ గురించి డైరెక్టర్స్ అడ్డా కార్యక్రమంలో ముచ్చటించిన వెట్రి మారన్, డైరెక్టర్ నెల్సన్



హైదరాబాద్, మేజర్ న్యూస్; ఫిలిం కంపానియన్స్ డైరెక్టర్స్ అడ్డాపై మాట్లాడుతున్నసమయంలో , మాస్ట్రో స్వయంగా, వెట్రి మారన్, ఆ మైండ్ బ్లోయింగ్ సీక్వెన్స్కు స్పందించారు,బడ్జెట్ విన్యాసాలు,జైలర్సినిమా తీసిన సమయంలో పడిన శ్రమ, కష్టం (ఆర్ట్ డైరెక్టర్) కు 3 నెలలు పట్టింది, అని సంభాషణలో వెట్రి చెప్పారు.నెల్సన్ దర్శకుడి కుర్చీలో, చేతిలో పెన్నుతో, రజనీకాంత్తో మ్యాజిక్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు, జైలర్పై సందేహం ఉందా మరియు ఎప్పుడు అని అడిగినప్పుడు, నెల్సన్ ఒక చమత్కారమైన చిరునవ్వుతో స్పందించారురచన ప్రక్రియ అంతట. ఎందుకంటే నేను అతనిని (రజనీకాంత్) అతని వయస్సులో నటించేలా చేశానని నేను మొదటిసారి అనుకుంటున్నాను. కాబట్టి అది ప్రధానమైనది అని సెల్వన్.అన్నారు జైలర్,ఒక నెలకు పైగా విజయవంతంగా నడపడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఛ650 కోట్లను కొల్లగొట్టింది! ఇప్పుడు మనం నెల్సన్ మరియు రజనీకాంత్లకు విజయం .నవంబర్ 23న విడుదలైంది, కథల్: ది కోర్ థియేటర్లను తుఫానుగా తీసుకుంది, చాలా విస్తృతంగా ప్రశంసలు అందుకుంది, ముఖ్యంగా మమ్ముట్టి తప్ప మరెవరూ చెయ్యలేని పవర్హౌస్ యాక్షన్ ఒక అద్భుతం.ఫిలిం కంపానియన్తో చిట్-చాట్లో, జియో బేబీ మమ్ముట్టి కేవలం లీడింగ్ మ్యాన్ మాత్రమే కాదు, కొన్ని సినిమా మ్యాజిక్ వెనుక మెదడు ఎలా ఉందో వివరించాడు!మమ్ముట్టి సర్ స్క్రీన్పై చర్చలలో చురుకుగా పాల్గొన్నారు మరియు విరామం సమయంలో కీలకమైన క్షణాన్ని కూడా సూచించారు. దర్శకుడు-నటుల ద్వయం ఏదో అద్భుతంగా ఉంది అని జియో బేబీ వెల్లడించారు.ఫిల్మ్ కంపానియన్ యూట్యూబ్ ఛానెల్లో కరణ్ జోహార్, కొంకణా సేన్, వెట్రి మారన్, అవినాష్ అరుణ్, హేమంత్ ఎం రావు, నెల్సన్, కార్తీక్ సుబ్బరాజ్ మరియు జియో బేబీతో ఫిల్మ్ కంపానియన్ డైరెక్టర్ అడ్డా క్రార్యక్రమం ప్రసారమవుతున్నది.

## నూతన వధువరులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 12) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల లక్ష్మయ్య కుమారుని వివాహం వేడుకలకు తలకొండపల్లి బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ టి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నరసింహ, యాదయ్య, విజేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 12) : మండల కేంద్ర సమీపంలోని దేవకి గార్డెన్‌లో వెల్జాల్ గ్రామానికి చెందిన అయిల్ అజయ్ కుమార్, పూజిత వివాహానికి కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి అనంతరం బోజన తాంబూలాలను శ్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెల్జల్ గ్రామ నాయకులు నరేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, శివ, విజయ్ కుమార్, ప్రకాష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, యాదయ్య, అవినాష్ గౌడ్, లింగం, బాలయ్య, విజయ్‌యాదవ్, యాదగిరి, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 12) : తలకొండపల్లి మండల పరిషత్ అధ్యాక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్‌పై ఏడుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు బుధవారం అందజేశారు .



బుధవారం ఏపీ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్

# తిరుమలేశుని సన్నిధిలో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి పర్వదిన ప్రత్యేక కార్యక్రమాలు

## టీటీడీ ఈవో రమేష్ బాబు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్లోని బాలాజీ భవన్లో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ డెవ్యూటీ ఈవో శ్రీ రమేష్ బాబు తెలిపారు. బుధవారం లిబర్టీ సర్కిల్లోని టీటీడీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ ఎల్ ఎ సి సభ్యులు కొమ్మెర వెంకటరెడ్డి ,దొంతుల రాజశేఖర్ రెడ్డి ,బూరుగు హరికిషన్, త్రినాథ్ బాబులతో కలిసి ఈవో మాట్లాడారు.డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 1 గంట నుండి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారన్నారు. సర్వదర్శనం ఉదయం 3.30 గంటలకు ప్రారంభమవుతుందనీ తెలిపారు.విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు 3 గంటలకు రిపోర్టు చేయాలనీ వెల్లడించారు. సాయంత్రం 6 నుండి 6.45 గంటల వరకు నైవేద్య విరామ సమయం ఉంటుందనీ చెప్పారు. అనంతరం 6.45 గంటల నుండి సర్వదర్శనం ప్రారంభమవనున్న నేపథ్యంలో విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు 6.30 గంటలకు రిపోర్టు చేయాలని వివరించారు.అదేవిధంగా డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 6 నుండి 7 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తామని ప్రకటించారు.జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ మహాగణపతి స్వామివారి ఆలయంలో కూడ 23న వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున వేకువజామున 1 గంట నుండి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారు. ఉదయం 3.30 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుంది. విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు ఉదయం 3 గంటలకు రిపోర్టు చేయాలి. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు నైవేద్య విరామం ఉంటుంది. సాయంత్రం 5 గంటల నుండి సర్వదర్శనం ప్రారంభమవుతుంది. విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. అనంతరం 24న వైకుంఠద్వాదశి సందర్భంగా ఉదయం 5 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తామన్నారు.ఈ పర్వదినాల కారణంగా డిసెంబరు 23న ఆర్జిత కళ్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసిందాని వెల్లడించారు. ఈ రెండు ఆలయాల్లో టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈవో రమేష్ బాబు పేర్కొన్నారు.

# అధ్యయనమే నన్ను తీర్చిదిద్దింది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :విద్వాంసులైన తండ్రి, తాతల స్ఫూర్తితో, అధ్యయనం పట్ల ఉన్న అనురక్తితో కవిగా, నాటక కర్తగా ,విశ్లేషకునిగా రూపొందినట్లు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పురుషోత్తమాచార్య అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కవిపండితులు, పరిశోధకుల 'నేను నా రచనలు' ప్రసంగ పరంపరలో బుధవారం ఆయన ప్రసంగించారు.వచన కవిత, పద్య కవిత్వంతో పాటు అన్నమాచార్య చరిత్రపై హరికథ రాసి స్వయంగా పలుచోట్ల గానం చేశానని తెలిపారు. చందాల కేశవ దాసు పై చేసిన పరిశోధనకు మంచి గుర్తింపు వచ్చిందని, పద్య నాటకాలకు బంగారు నందులు లభించాయని పురుషోత్తమాచార్యులు వివరించారు. సినిమా పాటల్లో సంగీత సాహిత్య విశ్లేషణ గ్రంథానికి జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో జాతీయ అవార్డు లభించిందని వివరించారు. అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ డాక్టర్ పురుషోత్తమాచార్య పరిషత్తు పండిత శిక్షణ కళాశాలలో శిక్షణ పొందారని, అది తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. పరిషత్తు సాంస్కృతిక పునరుజ్జీవన కృషిలో తన వంతు పాత్రను 80 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేశారు. ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

## కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవుని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని బండి రమేష్ కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మధు మోహన్, ఏ బ్లాక్ ఎస్సీ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న, జనరల్ సెక్రెటరీ మహేందర్, వైస్ ప్రెసిడెంట్స్ మాదరి శ్రీనివాస్, బాలరాజు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిల సస్పెన్షన్లతో ప్రజాస్వామ్యాన్నీ ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ ఆందోళన**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ,రెండు రోజుల్లో 141 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ మండిపడ్డారు. ఈ మేరకు లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో .... పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై ప్రతిపక్ష ఎంపీలు నిలదీస్తే వారిని సస్పెండ్ చేసి , అధికార బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడితో అరాచకం సృష్టించిందని డాక్టర్ దిద్ది సుధాకర్ ఆరోపించారు. పార్లమెంట్ లోపల విధ్వంసం సృష్టించిన దోషులకు ప్రవేశ పాస్లపై సంతకం చేసిన బీజేపీ ఎంపీ ప్రతాప్సింహ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా, నిరసన తెలిపిన ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. మొదట, చొరబాటుదారులు పార్లమెంటుపై దాడి చేశారు. ఆ తర్వాత మోదీ ప్రభుత్వం పార్లమెంట్, ప్రజాస్వామ్యంపై దాడి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై బీజేపీ కు ఏమాత్రం విశ్వాసంలేదని, మోడీ విపరీతమైన నియంతృత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు ప్రయత్నిస్తోందని దేశ ప్రజలకు స్పష్టంగా అర్థమౌతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తరమికొడతారని డాక్టర్ దిద్ది సుధాకర్ హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : బండి రమేష్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం మియాపూర్ లోని తన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వంతు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తాము పనిచేసేందుకు ఎంతో గౌరవంగా ఉందని కొనియాడారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ర్ష్మే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ర్ష్మే కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్ కుమార్, అశోక్, రాజశేఖర్ రెడ్డి, వినయ్ ముదిరాజ్, ర్ష్మే, పఠాన్, ఇమ్రాన్, అక్బర్, నయీమ్, నరసింహ, భారతమ్మ, జ్యోతి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎల్లమ్మ పండుగ..



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : నగర కేంద్ర గ్రంథాలయం సికింద్రాబాద్ లో ఎల్లమ్మ పండుగలో డా.అయాచితం శ్రీధర్;కే.ప్రసన్న రామ్మూర్తి;పద్మజ;అయోధ్య పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఫేక్ రిపోర్టర్స్ బెడద..

ముషీరాబాద్/మేజర్న్యూస్:రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి/ జాతీయ/ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు జరుగుతాయి.వీఐపీ లు /అధికారులు/అధికార/ప్రతిపక్ష నేతలు వస్తుంటారు.ఇప్పుడు కొత్త ప్రభుత్వం. కాంగ్రెస్ అగ్ర నేతలు రవీంద్ర భారతి వస్తున్నారు.ప్రింట్ మీడియా సాధారణంగా 10/11 మంది రిపోర్టర్స్ వుంటారు.కరోనా తరువాత అంతా ఆన్లైన్ కావడం తో 3/4మంది ప్రింట్ మీడియా రెగ్యులర్ గా వస్తారు.ప్రత్యేక కార్య క్రమాలకు అప్పుడప్పుడు 4/5ఎలాక్ట్రనిక్ మీడియా రిపోర్టర్స్ వస్తారు.కానీ 2/3పేజీలు ఈ- పేపర్ పెట్టే ఆన్లైన్ పేపర్ రిపోర్టర్స్/సోషల్ మీడియా అంటూ లోగోలు పట్టుకుని వచ్చే రిపోర్టర్స్/ఎక్కడో ప్రసారాలు చేసే కేబుల్ నెట్ వర్క్ రిపోర్టర్స్..రిపోర్టర్స్ అంటూ 10/20మంది రిపోర్టర్స్ కార్య క్రమ నిర్వాహకులను/అతిథులను మనీ కోసం వెంట పడటం నిత్యం జరిగే తంతు.వీరికి అసలు జరుగుతున్న ప్రోగ్రామ్స్ వివరాలు కూడా తెలియవు.నెల రోజులు ప్రేక్షకుడికి వచ్చిన వాళ్ళు కూడా ప్రెస్ అంటూ నిర్వాహకులను ఇబ్బంది పెడుతున్నారు.గతం లో రిపోర్టర్స్ గా పనిచేసిన వారు/రిటైర్డ్ ఉద్యోగులు/ప్రైవేట్ ఉద్యోగులు.ప్రైవేట్ ఫోటో గ్రాఫర్ లు ప్రెస్స్ అని వస్తున్నారు.. ప్రెస్ పేరుతో జరిగే ఈ దోపిడీ లో నిజం గా వార్తలు రాసుకునే విలేకర్ల పరిస్థితి ఘోరంగా వుంటుంది.ఫేక్ రిపోర్టర్స్ ను కట్టడి చేయడంలో రవీంద్రభారతి అధికారులు/పోలీసులు విఫల మవుతున్నారు. పోలీసులు అప్పుడవుడు ఫేక్ రిపోర్టర్స్ పై చర్యలు తీసుకుంటున్నా శా శ్వత చర్యలు లేవు!

# బండి రమేష్ కలిసిన గదం రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కెపిహెచ్బి డివిజన్ నాయకులు గంధం రాజు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ కు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ ఉపాధ్యక్షుడు. డి.రంగస్వామి, పొడుగు అప్పారావు, మగుద్ద, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి : జిల్లా కలెక్టర్ గౌతమ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల కోసం ఏర్పాటు చేసి అన్ని వసతులు వినియోగించుకోవాలని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతో పాటు అవసరమైన మరిన్ని సదుపాయాలు, వసతులు కల్పించడం జరుగుతుందని, అభివృఎద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ పరిధిలోని ప్రగతినగర్లో ఉన్న పార్కులు ను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న మొక్కలతో పాటు వాకింగ్ ట్రాక్లను పరిశీలించి సంతృఎప్తి వ్యక్తం చేశారు. అలాగే అదే ప్రాంతంలో ఉన్న క్రీడామైదానంను యువత క్రీడల కోసం వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజలకు మంచి ఆరోగ్యం కల్పించడంతో పాటు వారికి అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉండేలా అర్బన్ పార్కులను ఏర్పాటు చేసిందన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయడానికి ఎంతో అనువుగా వాకింగ్ ట్రాక్ ఉందని దీనిని వినియోగించుకున్నట్లయితే మరిన్ని వసతులు కల్పించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే యువత, మహిళలు, చిన్నారులు చదువుతో పాటు ఆడుకునేందుకు ఇళ్ళల్లో స్థలాలు ఉండకపోవడంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాప్రంగణాలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పార్కులో, క్రీడా ప్రాంగణంలో ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే సమకూరుస్తామని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

★బస్తీ దవఖానకు వచ్చే వారి పట్ల ఎంతో సంయనంతో వ్యవహరించాలని

ప్రభుత్వ ఆసుపత్రులైన బస్తీ దవాఖానాలకు వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి పట్ల ఎంతో అభిమానంతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది తమ సేవలందించాలని అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులంటే పేద, మధ్యతరగతి ప్రజలకు నమ్మకం కలుగుతుందని, ఈ విషయంలో సిబ్బంది నుంచి ప్రతి వైద్యులు తమ విధులను సక్రమంగా నిర్వహించి ఆసుపత్రికి వచ్చే వారి పట్ల ఎంతో సంయనంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రగతినగర్ వార్డునెంబర్4లోని బస్తీ దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔట్ పేషెంట్ విభాగంలో ఆసుపత్రికి వచ్చిన వారిని అక్కడ అందుతున్న వైద్యసేవల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులు, రిజిష్టర్లను, మందులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో ప్రస్తుతం అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆసుపత్రి వైద్యాధికారికి సూచించారు.





★సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీల అభివృఎద్ధికి సహకరించాలి

మున్సిపాలిటీల అభివృఎద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలి,

మున్సిపాలిటీకి సకాలంలో పన్నులు చెల్లిస్తే మరింత అభివృఎద్ధికి దోహదపడాలని అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ మరింత అభివృఎద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించి సహకరించాలని ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవసరమైన అభివృఎద్ధి కార్యక్రమాల విషయంలో కార్యాచరణ రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రగతినగర్లోని పార్కు, బస్తీ దవాఖానాలను పరిశీలించిన అనతరం మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ మరింత అభివృఎద్ధి చెందేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు. ఈ విషయంలో ఎప్పటికప్పుడు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ట్యాక్సులు (పన్నులు) వసూలు చేయాలన్నారు. సకాలంలో పన్నులు వసూలు చేసి మున్సిపాలిటీ అభివృఎద్ధి చెందే విధంగా చూడాల్సిందిగా అధికారులకు సూచించారు. అలాగే మున్సిపాలిటీకి వచ్చే నిధులను తప్పకుండా తీసుకొచ్చి అభివృఎద్ధి చేయాల్సిందిగా ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృఎష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులు, ఫుట్పాత్లు, పార్కులను ఏర్పాటు చేయడంతో పాటు పార్కులలో మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నిజాంపేట మున్సిపల్ కమిషనర్ రామకృఎష్ణ, బాచుపల్లి తహశీల్దార్ ఫుల్ సింగ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు...

## టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ సోమేశ్వర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ సోమేశ్వర్ తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని మణికంఠ కాలనీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణంపై పిల్లలర్ దశలోనే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్టేఫ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ సోమేశ్వర మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆదేశాలను ధిక్కరించి నిర్మాణాలు చేపడితే వాటిని నేలమట్టం చేస్తామని అన్నారు. అదేవిధంగా ఎట్టి పరిస్థితుల్లో కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడితే కూల్చివేస్తామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణంలో చేపట్టి వారిపై జిహెచ్ఎంసి ఆక్ట్ ప్రకారం పలు కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నగరంలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిని ప్రశ్నించిన నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర పోలీస్ కమీషనరేట్‌లోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివాదస్పద వ్యాఖ్యలు,శాంతిభద్రతలకు విఘాతం కలిగేవిధంగా,ప్రజలను స్థానికంగా ఇబ్బందులను కలిగిన వారిని ప్రత్యేకంగా బుధవారం నగర పోలీస్ కమీషనరేట్‌లోని కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పాల్గొని వివాదస్పద వ్యాఖ్యలు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించినవారు,స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారికి ప్రత్యేకంగా క్లాస్ తీసుకుని,వారిని హెచ్చరించడం జరిగింది. నేర చరిత్ర కలిగిన వారిని ఏమాత్రం వదిలిపెట్టేదిలేదని,నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే,వారిమీద కఠిన చర్యలు తప్పవని నగర పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజ్ మోసం కేసులో ఏడుగురు అంతర్‌రాష్ట్ర నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకమీషనర్స్ టాస్క్‌ఫోర్స్,నార్త్ జోన్ టీమ్‌లు సంయుక్త ఆధ్వర్యంలో విదేశీ కరెన్సీ ఏక్ఛ్సేంజ్ మోసం కేసులో ఏడుగురు అంతర్‌రాష్ట్ర ముఠాను పట్టుకునివారివద్దనుంచి రూ. 7,47,000ల నగదు,బజాజ్ డిస్‌కవర్ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. శ్రీబాల తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఢిల్లీకి చెందిన మహ్మద్ ఇమ్రాన్ షేఖ్(48),వహీద్ షేఖ్ (30),బీహార్‌కు చెందిన హసీం ఆలాం (24),ఢిల్లీకి చెందిన కుల్సుమ్(30),బీహార్‌కు చెందిన మహ్మద్ అలీ షేఖ్ః,ఢిల్లీకి చెందిన నిషా(26),ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన షేఖ్ నిసార్ అహ్మద్ (35)లుకల్సి ఓ ముఠాను ఏర్పడి,విదేశీ కరెన్సీని ఏక్ఛ్సేంజ్‌ద్వారా మోసం చేసి,అందినంత దండుకోవచ్చని ఓ పథకాన్ని రచించారన్నారు. అందులో భాగంగా చిన్నతరహా వ్యాపారాలు నిర్వహించే దిర్‌హామ్స్ కరెన్సీని మార్పిడి చేసి,ఇండియన్ కరెన్సీని తక్కువ మార్పిడి ధరకే విదేశీ కరెన్సీను మారుస్తామంటూ చెప్పడంలో, ఒక్కసారిగా చాలా మంది దిర్‌హమ్స్‌ను ఏడుగురు నిందితులకు అందజేస్తే, ప్రారంభంలో కొందరికి బాగానే ఇవ్వగా, ఆతర్వాత దిర్‌హామ్స్ ఇచ్చిన వారికిమాత్రం పై భాగంగా ఇండియన్ నోట్లు పెట్టి, మధ్య భాగంలోమాత్రం ఖాళీ పేపర్లు పెట్టి, న్యూస్ పేపర్ బండల్‌లో ఉంచి బాధితులకు అందజేశారు. బాధితులు ఆ పేపర్ బండల్‌ను విప్పి చూడగా, అందులో జేసి, ఆతర్వాత బాధితులకుమాత్రం న్యూస్ పేపర్‌లో బండల్‌లో ఇండియన్ కరెన్సీ ఉందంటూ వారికి మాయమాటలుచెప్పి,అక్కడినుంచి పరారీ అయ్యారు. బాధితులు ఆ పేపర్ బండల్‌ను పబ్లిక్‌లో విప్పకపోవడంతో, నిండా మోసం పోవడంతో,ఒక్కసారిగా బాధితులు తమకు తీవ్ర అన్యాయం చేశారని,తాము వారి చేతిలో మోసపోయి,టాస్క్‌ఫోర్స్ పోలీసులను ఆశ్రయించగా,తమ పోలీసులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకుని,విచారణ నిమిత్తం వారందరిని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు డి.సి.పి. శ్రీబాల తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్‌రెడ్డి,ఎస్.ఐ.లు బి. ఆశోక్‌రెడ్డి,పి. జ్ఞానదీప్,జి. నవీన్‌లు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి హాకీ పోటీలకు హయత్ నగర్ విద్యార్థుల ఎంపిక



హయత్ నగర్ మేజర్ న్యూస్:ఇటీవల కామారెడ్డిలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్లో హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు పి.భాస్కర్ తెలిపారు. పి. జ్ఞాన శేఖర్, ఎం. సాయిచరణ్, ఎ.శైలజులతోపాటు అండర్-17 విభాగంలో లింగయ్య ఈ నెల 28 నుంచి వచ్చే నెల 1 వరకు గ్వాలియర్ జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీలకు అర్హత సాధించారని వివరించారు. స్టాండ్బైగా బి.శివ ఎంపికయ్యాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రధానోపాధ్యాయుడితోపాటు ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, కోచ్ సారయ్య, ఉపాధ్యాయ బృఎందం అభినందించారు.